


# అవతారాలు

**- ఎం.వి.ఎన్.ఎన్. ప్రసాద్**

సుబ్బారావు సైకిలు మీద ఉదయాన్నే బయలు దేరాడు. అతని సైకిలు కూడా అతనిలాగే ముసిలిది అయిపోయింది. అతను ఎప్పుడో ఉద్యోగం చేరిన కొత్తలో కొన్న సైకిలు. ఎన్ని లక్షల కిలో మీటర్లు ప్రయాణించిందో దానికే తెలియదు.

అతనికి సైకిలంటే చాలా అభిమానం. కన్నబిడ్డల కంటే ఎక్కువగా చూసుకుంటాడు. తన బిడ్డలు అవి తేలేదనీ, ఇవి కొనలేదనీ, తరచూ విసుక్కుంటూ ఉంటారు. కానీ పాపం, సైకిలు, ఏమీ అడగదు. ఏమీ అనదు. అందుకే అతనికి సైకిలంటే అంత ప్రేమ!! అటువంటి సైకిలుకి రిపేరు వచ్చింది. సుబ్బారావుకి ప్రాణసంకటంగా ఉంది. సైకిలు మీద ప్రేమ, సైకిలు లేందే క్షణం గడవని అతని పరిస్థితి దానికి కారణం.

ఎలాగో మెల్లిగా తొక్కుకుంటూ మెకానిక్ దగ్గరకు వెళ్లాడు సుబ్బారావు. మెకానిక్ సైకిల్‌ని పైనుంచి కిందికీ, కింద నుంచి పైకీ పరికించాడు, పరిశీలించాడు. తరువాత ఏ పార్టులు పోయాయో, ఏ పార్టులు పని చేయడం లేదో, ఏకరువు పెట్టాడు. తరువాత పార్టుల ఖరీదు, సర్వీసెస్ చార్జెస్ ఎంతవుతాయో చెప్పాడు.


సుబ్బారావు గుండె గుభేల్ మంది. కంఠం ఒక్కసారిగా కోపంగా మారిపోయింది. నెలాఖరు రోజులనీ, అంత పెట్టుబడి పెట్టలేననీ చెప్పాడు.

మెకానిక్ కూడా కోపంగా మాట్లాడడం మొదలుపెట్టాడు. తన దగ్గరకు వచ్చే ముందే అవన్నీ ఆలోచించుకోవాలనీ, అప్పుడు బేరాలాడితే కుదరదనీ, కస్సుమన్నాడు. రిపేర్ చేయించుకోక పోయినా సర్వీసెస్ చార్జెస్ కింద ఏభై రూపాయిలు ఇచ్చి తీరవల సిందేనని పట్టు పట్టాడు.

ఆ మాట విన్న సుబ్బారావు అవాక్కయి పోయాడు. ఏం చేయాలో పాలు పోలేదు. ఆలోచించాడు. 'ఎటూ అప్పు చెయ్యాలి. ఇంకాస్త అప్పు చేస్తే తప్పేమిటి, నిండా మునిగినవాడికి చలేమిటి?' అనుకున్నాడు సుబ్బారావు. సైకిల్‌ని మెకానిక్‌కి అప్పజెప్పి సాయంత్రం వచ్చి తీసుకుంటానని చెప్పాడు.

మెకానిక్ మొహం వెయ్యి కాండిల్స్ బల్బులా వెలిగింది. మొహానికి నవ్వు పులుముకుంటూ ఆ మాటకు అంగీకారం తెలిపాడు.

కాళ్లీడ్చు కుంటూ ఆఫీసుకు చేరాడు సుబ్బారావు. ఆలస్యం అయ్యింది. ఆఫీసరు అక్షింతలు వేశాడు. ఆ రోజంతా ఆఫీసరు సుబ్బారావుని సతాయిస్తూనే ఉన్నాడు. సాయంత్రం ఆఫీసు నుంచి బయలుదేరుతూంటే పిల్లలూ, భార్యా జాయింటుగా ఇచ్చిన వార్నింగ్ గుర్తుకు వచ్చింది. టీవీ రిపేరుకి ఇచ్చాడు. అ




కం. కాకేమి తన్ను తిట్టెనె?
కోకిల తనకేమి ధనము కోకొమ్మనెనే;
లోకము పగయగు పరుసని
వాకున; చుట్టమగు మధురవాక్యము వలనన్.
(సంకుసాల నృసింహ కవికవికర్ణరసాయనం)

రోజు తీసుకోవాలి. టీవీ లేకుండా ఇంటికి రావద్దని భార్యాపిల్లలు హెచ్చరించారు.

టీవీ షాపు మెకానిక్ సుబ్బారావుని సాదరంగా ఆహ్వానించాడు. బిల్లు సుబ్బారావు చేతికి ఇచ్చాడు. సుబ్బారావుకి నక్షత్రాలు కనిపించాయి. తరువాత కళ్లు బైర్లు కమ్మాయి. తన టీవీ కొత్తదనీ, దానికి అంత రిపేరూ, అన్ని పార్టులు అవసరం కాదేమోననీ, షాపతినితో అన్నాడు.

అంతే, మెకానిక్ ఉగ్రనరసింహావతారం ఎత్తాడు. తన పదేళ్ల సర్వీసులో ఎవ్వరూ అలా అనలేదనీ, తనను ఆ విధంగా అనుమానించి, అవమానించలేదనీ, రిపేర్‌కి ఇచ్చినవారు ఎంత అంటే అంత ఇచ్చిపోతారనీ, బోడి వెయ్యి రూపాయలు ఖరీదు లేని టీవీ తెచ్చి లక్ష బేరాలు ఏమిటనీ, ఒంటికాలి మీద లేచాడు. అక్కర్లేదనుకుంటే తాను వేసిన పార్టులన్నీ తీసేసుకుం టాననీ, టీవీ తీసుకు వెళ్లి షో కేసులో పెట్టుకోమనీ సలహా ఇచ్చాడు

సుబ్బారావుకి నవ్వు వచ్చింది. తన [illegible] షో కేసొకటి!! ఇక [illegible], ఆ రోజే తీసుకున్న అప్పులో అయిదు వందలు షాపువాడి చేతిలో పెట్టి టీవీ తీసుకున్నాడు. సైకిలు తీసుకునేసరికి దాదాపు జేబు ఖాళీ అయిపోయింది. భారంగా ఇంటికి చేరుకున్నాడు.

ఇంట్లో అడుగు పెట్టేసరికి అందరూ కంగారు పడుతున్నారు. తన భార్యకి తీవ్రమైన కడుపు నొప్పి వచ్చిందని తెలిసింది. సుబ్బారావు వెంటనే రిక్షా తీసుకువచ్చి, భార్యతో సహా దగ్గరలో ఉన్న నర్సింగ్ హోమ్‌కి చేరుకున్నాడు.

బయలుదేరే ముందు, తన భార్య గాజులు కొడుకుకి ఇచ్చి, సేఠ్ దగ్గర అప్పు తీసుకురమ్మని పురమాయించాడు.

అక్కడ డాక్టరు అతని భార్యని ఆమడ దూరం నుంచి చూసి, ఏవేవో పరీక్షలు రాసి ఇచ్చాడు. సుబ్బారావుకి ఆశ్చర్యం కలిగింది. ఎందుకంటే తన చిన్న తనంలో ఆచారి గారు కేవలం నాడి చూసి, రోగనిర్ధారణ చేసి వైద్యం చేసేవాడు. ఎటువంటి మొండి వ్యాధినైనా ఇట్టే నయం చేసేవాడు. ఆ మాటే డాక్టరుతో అన్నాడు సుబ్బారావు.


అప్పుడు డాక్టరు సుబ్బారావుని ఒక పురుగుని చూసినట్టు చూశాడు. సుబ్బారావు భార్య ప్రాణంతో ఉండాలంటే, తను చెప్పిన టెస్టులకు తీసుకువెళ్లమని నిర్కర్షగా చెప్పాడు డాక్టరు.

'ప్రాణం' అన్న మాట వినేసరికి, సుబ్బారావు, భార్యని తీసుకుని టెస్టులకు బయలుదేరాడు. సుబ్బారావు భార్యకి ఆ హాస్పిటల్‌లో ఉన్న అన్ని గదులలోనూ రకరకాల టెస్టులు చేయించాడు. నాలుగు గంటలలో రిజల్ట్సు వస్తాయన్నారు. ఆ నాలుగు గంటలూ సుబ్బారావు భార్యకి ఏసీ రూమ్ అలాట్ చేశారు. మళ్లీ సుబ్బారావుని నోరెత్తనివ్వలేదు. ఏసీ చలికీ, భయం వల్ల కలిగిన టెన్షన్‌కీ, సుబ్బారావు గాలికి కదిలే చిగురుటాకులా వణికి పోయాడు.

రిజల్ట్సు వచ్చాయి. ఎందులోనూ ఏమీ లేదని అన్నారు 'హమ్మయ్య' అని నిట్టూర్చాడు సుబ్బారావు.


డాక్టర్ వచ్చి పరీక్షించాడు. సుబ్బారావు భార్యది కేవలం అజీర్ణం వల్ల వచ్చిన కడుపు నొప్పని ఏవో మందులు రాసిచ్చాడు. అవి అక్కడే ఉన్న మెడికల్ షాపులో కొంటే, ఎలా వాడాలో సిస్టర్ చెపు తుందని కూడా సలహా ఇచ్చాడు. మందులు కొని, రూము బిల్లు డాక్టరు ఫీజు కట్టేసరికి, సుబ్బారావు కొడుకు తెచ్చిన డబ్బు హారతి కర్పూరంలా హరించుకుపోయింది. సాధారణమైన కడుపు నొప్పికి అన్ని టెస్టులూ, ఏసీ గది నెత్తిన రుద్దిన డాక్టరుని, మనసులోనే తిట్టుకుంటూ హాస్పిటల్ బయటకు నడిచాడు. భార్యను ఇంటి దగ్గర వదిలి, మనశ్శాంతి కోసం గుడికి బయలు దేరాడు సుబ్బారావు. అక్కడ పూజారి అందరి గోత్రనామాలూ బలవంతాన అడిగి, ఏవేవో మంత్రాలు చదివి మరీ, దక్షిణ పుచ్చుకుంటూన్నాడు.

సాధారణమైన కడుపు నొప్పికి అన్ని టెస్టులూ, ఏసీ గది నెత్తిన రుద్దిన డాక్టరుని, మనసులోనే తిట్టుకుంటూ హాస్పిటల్ బయటకు నడిచాడు. భార్యను ఇంటి దగ్గర వదిలి, మనశ్శాంతి కోసం గుడికి బయలు దేరాడు సుబ్బారావు. అక్కడ పూజారి అందరి గోత్రనామాలూ బలవంతాన అడిగి, ఏవేవో మంత్రాలు చదివి మరీ, దక్షిణ పుచ్చుకుంటూన్నాడు.



సుబ్బారావు జేబులో చెయ్యి పెట్టాడు. జేబు ఖాళీగా తగిలింది. అతను గుడిలోకి వెళ్లే సాహసం చెయ్యలేకపోయాడు. అక్కడే నిలబడిపోయాడు. అతనికి నవ్వు వచ్చింది.

"భగవంతుడా! నువ్వు పురాణకాలంలో భక్తులను రక్షించడం కోసం దశావతారాలూ ఎత్తావంటారు. మరి ఈ కలియుగంలో మమ్మల్ని భక్షించడం కోసం సైకిల్ మెకానిక్, టీవీ మెకానిక్, డాక్టర్, పూజారి లాంటి అవతారాలు, నిరంతరం మమ్మల్ని పీడిస్తూ ఉంటే మమ్మల్ని వదిలేసేవేం తండ్రీ? అయినా బహుశా నీకు ఇప్పుడు పది అవతారాలు కాదు... పదికోట్ల అవతారాలు కావాలి. ఏమంటావు? ఈ దీనుణ్ని కనికరించుతండ్రీ!" అంటూ చేతులు జోడించాడు. అప్పుడే గుడి తలుపులు మూసుకున్నాయి.




చం. ఘనతర ఘూర్జరీకుచయుగ క్రియ గూఢము గాక; ద్రావిడీ
స్తనగతి తేట గాక; అరచాటగు ఆంధ్రవధూటి చొక్కపున్
చనుగవ లీల (వోలె) గూఢమును, చాటుదనంబును కాక యుండ చె
ప్పిన అదె పో కవిత్వమనిపించు; నగించటు గాకయుండినన్.

(తెనాలి రామకృష్ణకవి భువనవిజయం)